ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
NALGONDA - SURYAPET
yADADRI BHUVANAGIRI
శనివారం, 30 నవంబర్ 2024





# పోచంపల్లిలో విదేశీయుల సందడి



భూదాన్ పోచంపల్లి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి)
ప్రపంచ పర్యాటక గ్రామంగా ప్రసిద్ధిగాంచిన పోచంపల్లిలో ఇంగ్లాండ్ దేశానికి చెందిన విదేశీయులు సందడి చేశారు. భారత దేశ పర్యటనలో భాగంగా హైదరాబాదులోని హెూప్ ఎన్జీవో ట్రస్ట్ సంస్థతో ఇంగ్లాండ్లోని ఎడక్షన్ నార్త్ ఈస్ట్ ఎన్జీవో సంస్థ సంబంధించిన ఆరు మంది ఎన్జీవోస్ హైదరాబాద్ మిగతా 2లో..

## అహింస మార్గంలో రాష్ట్రాన్ని సాధించిన

# గొప్ప నేత కేసిఆర్



- తెలంగాణను అడ్డుకునేందుకు కుట్రకు తెరలేపిన చంద్రబాబు
- రైతు రాజ్యమే కేసిఆర్ శ్వాస
- ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టిన కాంగ్రెస్ నేతలకు బుద్ధి చెప్పాలి
- గత ఉద్యమాన్ని గుర్తుచేసుకొని దీక్షా దివస్ లో బావోద్వేగానికి గురైన మాజీ మంత్రి
- మంత్రితోపాటు పలువురి కంటతడి
- విజయవంతమైన దీక్ష దివస్ సభ
- హాజరైన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
కెసిఆర్ దీక్షతోనే తెలంగాణ సాధ్యమైందని, అహింసా మార్గంలో ఆమరణ నిరాహారదీక్ష చేసి తెలంగాణను సాధించిన గొప్ప నేత కెసిఆర్ అని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో ఆనాటి ఉద్యమ పరిస్థితులను గుర్తు చేసుకుని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాకుండా చంద్రబాబు ఆనాడు కుట్రలకు తెర లేపాడని ఆరోపించారు. చంద్రబాబు హయాంలో రైతులపై భారాన్ని మోపుతూ విద్యుత్ చార్జీలు పెంచడాన్ని నిరసిస్తూ ఆనాడు కెసిఆర్ టిడిపి నుండి బయటికి వచ్చాడని పేర్కొన్నారు. టిడిపిలో ఉన్నప్పుడే కేసీఆర్ తెలంగాణ కోసం ఆలోచన చేశాడని గుర్తు చేశారు. చంద్రబాబు అండ్ కో, మంత్రి మిగతా 2లో..

సిల్వర్ జూబ్లీ ఉత్సవాల వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ 3 లో



# స్థానిక ఎన్నికలకు సిద్ధంకండి

## 10, 15 రోజులలో రుణమాఫీ పూర్తి చేస్తాం

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

## 30 కోట్లతో రహదారి పనులు శంకుస్థాపన

పాలకీడు, నవంబర్ 29(,ప్రజా జ్యోతి )
సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం అలింగాపురం గ్రామంలో 30 కోట్లతో చేపడుతున్న రహదారి పనులకు శు క్రవారం ఉత్తంకుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం రాష్ట్ర నీటి పారుదల %ఉ% పౌరసరపరల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికలకు కార్యకర్తలు అంతా సిద్ధం కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రైతులకు రుణమాఫీ పూర్తి చేస్తామని రైతులకు భరోసా ఇస్తామని అన్నారు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మిగతా 2లో..

## నేటికీ ఎకౌంట్లు ఫ్రీజ్ చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్న యాదవులు..

- -గొర్రెల పంపిణీ పథకం లబ్ధిదారుల ఎకౌంట్లు ఫ్రీజ్ చేసిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం
- -ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చిన దేవత్ పల్లి యాదవులు
- -జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి అకౌంట్ ఫ్రిజ్ ను ఎత్తివేయాలని కోరిన రాజ్ గోపాల్ రెడ్డి
- -రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన దేవత్ పల్లి గ్రామస్తులు



నాంపల్లి, నవంబర్,29(ప్రజా జ్యోతి):
గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పొరపాట్ల వలన ఇప్పటికీ వెంటాడుతూనే ఉన్నాయి.. మునుగోడు ఉప ఎన్నికల్లో ఎలాగైనా ఓట్లను రాబట్టుకోవాలని ఆలోచనతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు నియోజక వర్గంలో గొల్ల కురుమ సోదరులకు గొర్రెల పంపిణీ పథకాన్ని అమలు చేసిందని,దాంట్లో భాగంగా గొల్ల కురుమ యాదవ సోదరుల వ్యక్తిగత బ్యాంక్ ఎకౌంట్లలో డబ్బులు మిగతా 2లో..



## విద్యార్థుల పట్ల నిత్యం జాగ్రత్తలు పాటిస్తు అప్రమత్తంగా ఉండాలి

-నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిడమనూరు,నవంబర్ 29(ప్రజాజ్యోతి):
విద్యార్థుల పట్ల నిత్యం జాగ్రత్తలు పాటిస్తు అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. గురువారం నిడమనూరు మిగతా 3లో..

## నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తా...

- -ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తీర్చిదిద్దుతాం
- -నూతన క్లాస్ రూమ్స్, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ సహా అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు
- -ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్
- -రాష్ట్రంలో నియోజక వర్గన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- -విద్య, వైద్యం, కరెంట్ తో సహా అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తాం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్ నగర్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి)
నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర నీటిపారుదల శాఖ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాలకు నూతన భవనాలు మెరుగైన సదుపాయాల కల్పనలో భాగంగా కళాశాల సందర్శించిన అనంతరం మిగతా 2లో..





## పోచంపల్లిలో విదేశీయుల సందడి

మొదటిపేజీ తరువాయి..

రావడం జరిగింది. ఈ సందర్భంగా పోచంపల్లి ప్రాంతంలోని చేనేత కల పరిశ్రమతో పాటు వినోబా మందిర్, చేనేత కార్మికుల గృహాలు, టూరిజం మ్యూజియం సందర్శించారు. అనంతరం హెూపు ఎండి రాహుల్ లూథర్ ఆధ్వర్యంలో భారతీయ సంస్కృతి సంప్రదాయాలు తెలుసుకోవాలనే నేపథ్యంలో ఈ పర్యటన సాగిందన్నారు.

వీరితోపాటు హాయన్, డానియల్, టీనా, లింజి ,ప్రిన్స్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సిద్ధంకండి

మొదటిపేజీ తరువాయి..

హుజూర్నగర్ నియోజకవర్గం లో అన్ని స్థానాల్లో క్లీన్స్వీప్ చేయాలని అన్నారు. హుజూర్నగర్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఏడు సార్లు ఒకే ప్రాంతం నుంచి గెలిచిన హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. ఈ సభను ఉద్దేశించి పాలకీడు మండల నాయకులు ఎన్ వి సుబ్బారావు, మాట్లాడుతూ 2009లో హుజూర్నగర్ నియోజకవర్గం కావడమే మనం చేసుకున్న అదృష్టం అని అన్నారు 2009 నుంచి 2014 వరకు మధ్యకాలంలో మంత్రి నేరేడుచర్ల నుండి జాన్పాడు దర్గా వరకు డబల్ రోడ్డు వేయించారని . జాన్ పహాడ్ సబ్ స్టేషన్, దర్శించర్ల సబ్ స్టేషన్, చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్మాణాలు చేపట్టినారని ఈ సంవత్సర కాలంలోనే మన పాలకీడు మండలానికి 100 కోట్ల రూపాయలు శాంక్షన్ చేసినందుకు వారికి రుణపడి ఉంటానని ఆయన అన్నారు.మాజీ జడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ మాట్లాడుతూ

పాలకీడు మండలంలో బెట్టే తండకు, 33 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ శాంక్షన్ చేయడం జరిగిందని , 120 కోట్లతో జాన్ పాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ తో పాటు జానపాడు అలింగాపురం బీటీ రోడ్డు 30 కోట్లతో పాటు జానపాడు అలింగాపురం బిటి రోడ్డు 9 కోట్లతో పాటు సిసి రోడ్లు డ్రైనేజీలు ఎంతో పనిచేశారని వారికి మేము రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా పాలకీడు మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ మాట్లాడుతూ

గరిడేపల్లి నుండి గుండ్లపాడు క్రాస్ రోడ్డు వరకు 30 కోట్లతో మంజూరు చేసిన రోడ్డు వల్ల మూడు మండలాల ప్రజలకు ఎంతో ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు.అదేవిధంగా గతంలో మన నూతనంగా ఏర్పడిన పాలకీడు మండలానికి ఎమ్మార్వో ఆఫీస్ ఎంపీడీవో ఆఫీస్ పోలీస్ స్టేషన్లను కూడా శంకుస్థాపన చేయడం జరిగింది. కాబట్టి పాలకీడు మండల ప్రజలు ఆయనకు ఎంతో రుణపడి ఉన్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ ఆర్డీవో శ్రీనివాసులు ఆర్ అండ్ బి ఏ ఈ ఈ సీతారామయ్య .కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు మహిళలు యూత్ లీడర్లు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అహింస మార్గంలో రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నేత కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

పదవి కోసమే కెసిఆర్ తెలంగాణ వాదం ఎత్తుకున్నాడని చేసిన దుష్ప్రచారాన్ని కెసిఆర్ ఉద్యమంతో బుద్ధి చెప్పాడని అన్నారు. తెలంగాణ వ్యవసాయాన్ని ప్రపంచ బ్యాంకుకు అప్పజెప్పినప్పుడు నేను అంగీకరించనని ఎదిరించిన దీశాలి కెసిఆర్ అని కొనియాడారు. టిడిపి నుండి బయటకు వచ్చిన కెసిఆర్ ఎనిమిది నెలలపాటు ఉద్యమకారులతో చర్చించి తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేశాడని జగదీశ్ రెడ్డి చెప్పారు. తెలంగాణ సాధన కోసం రక్తపాతం వద్దని ఆర్టికల్ 3 ద్వారా ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించుకుందామని ఉద్యమించిన ఉద్యమ సూర్యుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా ఉద్యమంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ఉద్యమాన్ని నడిపిన మహా నాయకుడు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఆనాటి పాలకులు చిన్నచూపు చూడడంతో నవంబర్ 29న కేసీఆర్ తెలంగాణ వచ్చుడో, కెసిఆర్ సచ్చుడో అన్న నినాదంతో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నాడని, ఆయన చేసిన దీక్షతోనే కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని జగదీశ్ రెడ్డి చెప్పారు. కేసీఆర్ చావు నోట్లో తలపెట్టినట్టు ప్రాణాలను ఘనంగా పెట్టి ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే ఆయన ప్రాణాలకు ముప్పు ఉందని ఆందోళన చెంది దీక్షను విరమించమని చెప్పినా తెలంగాణ వస్తున్నట్లు ప్రకటన వచ్చేంతవరకు ఆమరణ నిరాహార దీక్షను విరమించకుండా పట్టు పట్టిన నిజమైన తెలంగాణ వాది కెసిఆర్ అని జగదీశ్ రెడ్డి అన్నారు. కెసిఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్షను కూడా భగ్నం చేసి తెలంగాణ వాదాన్ని కనుమరుగు చేసేందుకు కొంతమంది కుట్ర చేశారని ఆయన ఆరోపించారు. కెసిఆర్ ఆమరణ దీక్ష విరమించినట్లు ఆనాటి పాలకులు తప్పుడు ప్రకటనలు చేశారని చెప్పారు. అప్పటి ప్రభుత్వం చేసిన ప్రకటనను తాను ఖండించానని గుర్తు చేశారు. కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతుందని తానే అప్పట్లో ప్రకటించానని జగదీష్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. కెసిఆర్ ఆమరణ దీక్షకు ఆందోళన చెందిన కేంద్రంలోని ప్రభుత్వం తెలంగాణను ప్రకటించిందని ఆయన చెప్పారు. హైదరాబాద్ లేకుండా తెలంగాణను ఇస్తామని కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని కెసిఆర్ తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. కెసిఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష దేశ పుటల్లో ఒక చరిత్రగా నిలిచిపోతుందని అన్నారు.



తెలంగాణను అడ్డుకునేందుకు సీమాంధ్ర ఎమ్మెల్యేలు, ఎంపీలు చేసిన కుట్రలను కెసిఆర్ సమర్థంగా తన నాయకత్వ లక్షణాలతో తిప్పికొట్టాడని జగదీష్ రెడ్డి అన్నారు. ఆనాడు కెసిఆర్ ప్రాణాలను పణంగా పెట్టి తీసుకొచ్చిన తెలంగాణను కాంగ్రెస్ నాయకులు దోచుకు తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని జగదీశ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముందు నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల వద్ద గల తెలంగాణ తల్లి గ్రహానికి పూలమాలవేసి, అనంతరం కెసిఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, భాస్కర్ రావు, నోముల భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, జిల్లాకు చెందిన పలువురు మాజీ ఎంపీపీలు, జెడ్పిటిసిలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటికీ ఎకౌంట్లు ఫ్రీజ్ చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్న యాదవులు..

మొదటిపేజీ తరువాయి..

జమ చేసింది.ఆ సందర్భంలోనే కొంతమంది యాదవ సోదరుల వ్యక్తిగత బ్యాంక్ ఎకౌంట్లను అధికారులు ఫ్రిజ్ చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు ఫ్రిజ్ చేసిన ఎకౌంట్ లను రిలీజ్ చేయకపోవడంతో యాదవ సోదరులు ఇబ్బందులు పడుతున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ డబ్బులు, పత్తి కొనుగోలుకు సంబంధించిన డబ్బులు, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన డబ్బులు వ్యక్తిగత బ్యాంకు ఎకౌంటు ఫ్రీజ్ ఉండటం వల్ల జమ కావట్లేదు.దీంతో యాదవ్ సోదరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇదే విషయాన్ని శుక్రవారం నాంపల్లి మండలం దేవత్ పల్లి గ్రామానికి విచ్చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన రాజ్ గోపాల్ రెడ్డి మరుక్షణమే నల్గొండ జిల్లా కలెక్టర్ కి ఫోన్ చేసి ఫ్రిజ్ చేసిన వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ లను రిలీజ్ చేయాలని కోరారు... సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వెంటనే హామీ ఇవ్వడంతో యాదవ సోదరులు రాజ్ గోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## కబ్జాల పాలైన సీలింగ్ ( మల్లెతోట ) భూముల్లో రెవిన్యూ అధికారుల సర్వే

మిర్యాలగూడ, నవంబర్ 29,( ప్రజాజ్యోతి ): అన్యాక్రాంతమైన భూములపై నజరుపెట్టిన రెవెన్యూ అధికారులు శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని సీలింగ్ భూముల్లో సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ పట్టణంలో ఉన్న సర్వేనెంబర్ 60, 61 లలో 3.12 ఎకరాల సీలింగ్ భూమి ఉండగా,విలువైన ఈ భూములు ఏళ్ల తరబడి కబ్జాల పాలయ్యాయి. ఓ నాయకుడు ఏకంగా మల్లె తోట ఏర్పాటు చేయడంతో, అందరూ మల్లె తోట గా పిలుచుకునే ఈ భూముల్లో ఇప్పటికే దాదాపు 1.5 ఎకరాలు కబ్జాల పాలు కాగా అందులో ఇళ్ళ నిర్మాణం కూడా జరిగింది. ప్రభుత్వ కార్యాలయాల కోసం భూమిలేని పరిస్థితి నెలకొంది. ఆలస్యంగా నైనా మేల్కొన్న అధికారులు ఉన్న భూమిని కాపాడేందుకు సిద్ధమయ్యారు.తహసిల్దార్ హరిబాబు ఆధ్వర్యంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే వెంకటాచారి, సిబ్బందితో కలిసి భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేశారు. అన్యాక్రాంతం కాకుండా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ హరిబాబు తెలిపారు. ఆయన వెంట ఆర్ఐలు రామకృష్ణ, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.



## నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తా...

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో నూతన క్లాస్ రూమ్స్, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ సహా అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. నిరుపేదలకు విద్య అతి ముఖ్యమైనదనీ మంచి విద్యను అందిస్తే జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని అన్నారు.త్వరలో డిగ్రీ కళాశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని అందుకు సంబంధించి ఎస్టిమేట్ అందిస్తే ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తా అని అన్నారు.

డిగ్రీ, జూనియర్ కళాశాలలో అన్ని గ్రూప్ లలో ఉత్తమ మార్కులు సాధించిన వారికి గోల్డ్ మెడల్ బహుకరిస్తామని కాలేజికి అవసరమైన తరగతి గదులకు ఎస్టిమేట్ తయారు చేసి అందించాలని ఎడ్యుకేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కాలేజి లో వాకింగ్ ట్రాక్, రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు బాయ్స్, గర్ల్స్ కొరకు సెపరేట్ టాయిలెట్ లను ఏర్పాటు గ్రౌండ్ లో మంచి స్టేడియం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తాం మంచి క్వాలిటీ మెయింటైన్ చేసి ప్రభుత్వ కాలేజీల్లో విద్యార్థులను చేర్పించి విద్యార్థుల భవిష్యత్ కు బాటలు వేయాలి నిరుపేద పిల్లలకు మంచి విద్య ను అందించేందుకు కృషి చేస్తా డిజిటల్ క్లాస్ రూమ్, కాంపౌండ్ వాల్ ఏర్పాటు కొరకు అందరితో. చర్చించి నిర్ణయం తీసుకోవాలనీ అన్నారు. కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్, ఎస్పీ సంప్రీత్ సింగ్, ఆర్డీవో, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ స్థలాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



నల్లగొండ, నవంబర్ 29 (ప్రజాజ్యోతి) నల్గొండ పట్టణంలోని మున్సిపల్ స్థలాలను, భవనాలను మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లు శుక్రవారం పరిశీలించారు.టౌన్ హాల్లో ఉన్న స్థలంలో నూతన గ్రంథాలయం ఏర్పాటు చేస్తుండగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కలెక్టర్ త్రిపాఠి ఆదేశాల మే-రకు వారు పరిశీలించారు. అదేవిధంగా పలు మున్సిపల్ భవనాలను పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మున్సిపల్ కమిషనర్, పలువురు కౌన్సిలర్లు ఉన్నారు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
శనివారం, 30 నవంబర్ 2024

## విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డిఎఫ్ఓ

నడిగూడెం ,నవంబర్ 29, ప్రజా జ్యోతి: నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న



భోజనాన్ని మండల ప్రత్యేక అధికారి డీఎఫ్ఓ సతీష్ కుమార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు.అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్త పరిచారు.అనంతరం మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులు మధ్యాహ్న భోజనం అందించాలని తెలిపారు.పాఠశాలల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనంతో పాటు కిరాణా సరుకులు, కూరగాయలను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఎస్ఓ వెంకటరమణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ టూ చెరువుగట్టు

### పాదయాత్ర కు బయలుదేరిన శివ స్వాములు

మిర్యాలగూడ, నవంబర్ 29,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు శివసన్నిధి ఆశ్రమ శివ మాలాధారణ స్వాములు శుక్రవారం నార్కట్ పల్లి



సమీపంలోని చెరువుగట్టుకు పాదయాత్రతో బయలుదేరారు. స్థానిక శివాలయంలో పూజా కార్యక్రమం అనంతరం అర్చకుల ఆశీర్వాదంతో బయలుదేరారు. ఈ సందర్భంగా శివ దీక్షా గురుస్వామి యర్రబెల్లి నాగేశ్వర్ స్వామి మాట్లాడుతు కార్తీక మాసం శివుడికి అత్యంత ఇష్టమైనది కనుక భక్తి శ్రద్ధలతో మాలలు ధరించి మండల దీక్షా కాలం లేదా అర్ధమండల కాలం ఉండి ఇరుముడి కట్టుకొని మొక్కు తీర్చుకొని రావటం జరుగుతుంది.కానీ ఈ సంవత్సరం సుమారు 70 కిలోమీటర్లు ఉన్న చెరువు గట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి పాదయాత్ర చేయాలని సంకల్పించినట్లు తెలిపారు.ఈ యాత్రలో స్వాములు యర్రబెల్లి గంగాధర్, కొల్లి వెంకన్న, కన్నె స్వాములు మొదలశేఖర్, మొదల వెంకన్న,పరిపూర్ణ చారి,మల్లికంటి గోవింద్. అనుముల ఎల్లయ్య లు పాల్గొన్నారు.

## దీక్షా దివస్ కు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

నడిగూడెం, నవంబర్ 29, ప్రజా జ్యోతి: సూర్యాపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్షా దివస్ సభకు మండలం నుండి టిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి నాయకులు గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి అనంత ఆంజనేయులు కన్నబోయిన శ్రీనివాస్ పొలంపల్లి వెంకటేశ్వర్లు జొన్నలగడ్డ వీర గోవిందు, దాసరి శ్రీను బోనగిరి ఉపేందర్ షేక్ జలీల్ కాసాని శ్రీనివాసరావు కూరాకుల కృష్ణమూర్తి సౌభాగ్యం తదితరులు పాల్గొన్నారు.



## సిల్వర్ జూబ్లీ ఉత్సవాల వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, నవంబర్ 29,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో నెలకొని





ఉన్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం సిల్వర్ జూబ్లీ ఉత్సవాల వాల్ పోస్టర్లను స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ) ఆవిష్కరించారు.ఆలయ నిర్మాణం జరిగి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు,ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్ణయించుకుంది. ఈ మేరకు గోడపత్రికలను, కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

### విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 29(ప్రజాజ్యోతి): పదవ తరగతిలో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయుల కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ సూచించారు.హుజూర్నగర్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం క్లాసులోకి వెళ్లి హాజరు రిజిస్టర్ పరిశీలించి విద్యార్థుల కనీసం సామర్థ్యాలను పరిశీలించారు ఫిజిక్స్ నందు విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.రాబోవు పదవ తరగతి వార్షిక పరీక్షల నందు ప్రతి విద్యార్థి డిస్టిక్షన్ తో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని,అందుకు అనుగుణంగా విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక క్లాసులు తీసుకోవాలని,చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివించాలని అన్నారు.తదుపరి కలెక్టర్ వంటగదిని పరిశీలించి వంటగది ప్రతిరోజు శుభ్రంగా ఉంచుకోవాలని వంట పాత్రను డిటర్జెంట్ తో శుభ్రంగా చేసుకోవాలని వంట తయారు చేయు మహిళలు చేతులను శుభ్రంగా కడుక్కొని వంట చేయాలని,వంట చేయుటకు పరిశుభ్రమైన నీటిని వాడాలని,బియ్యంలో పురుగులు ఉన్నాయో లేవో పరిశీలించిన తదుపరి మాత్రమే వంటకు ఉపయోగించాలని,బియ్యాన్ని ఎల్లప్పుడూ వెలుతురు తగిలే విధంగా నిలువ చేసుకోవాలని సూచించి బియ్యాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయప్రద,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థుల పట్ల నిత్యం జాగ్రత్తలు పాటిస్తు అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి..

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ (కేజీబీవీ), వేంపాడు స్టేజికి సమీపంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి పాఠశాల, హస్టలోని బోజనశాల, వంట గది, నిత్యవసర సరుకులు,పరిసరాలను పరిశీలిచి శుభ్రంగా ఉండే







విధంగా చూసుకోవాలని పలు సూచనలు చేశారు. అదేవిధంగా కూరగాయలు, కొడి గుడ్లను ప్రత్యేకంగా పరిశీలించి నాణ్యత పాటించాలని ఆదేశించారు. విద్యార్థులతో ముచ్చటించి ఏమైన సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులకు పాఠాలు భోదించి అభ్యాసన సామర్థ్యాలను పరిక్షించారు. విద్యార్థులతో పలు సబ్జెక్టల్లో పశ్నలకు జవాబులు రాబట్టారు. కస్తూర్బా పాఠశాల ఆవరణలోకి పక్కనే ఉన్న పొలాలోలని నీరు వస్తు అసౌకర్యంగా ఉండడంతో ఆరా తీసి పొలాలపై నుంచి పాఠశాలలోని నీరు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మండల అధికారులను ఆదేశించారు.అదేవిధంగా నిడమనూరు పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈకార్యక్రమలో తహసీల్దార్ కృష్ణయ్య, నిడమనూరు ఎంఈఓ లావురి వెంకన్న నాయక్ , ఏఎస్ఓ కృష్ణవేణి, కస్తూరిబా గాంధీపాఠశాల ప్రిన్సిపాల్ పద్మ, మైనార్టీ ముస్లిం పాఠశాల వెంకట్ రెడ్డి, సయ్యద్,బిసి గురుకుల పాఠశాల చింతమల్ల రాంబాబు, తదితరులు ,పాల్గోన్నారు.

## దామగుండం అటవీ ప్రాంతంలో కార్చిచ్చు!

హైదరాబాద్, నవంబర్ 29 : వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండంలోని అటవీ ప్రాంతంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దీంతో అడవిలో మంటలు భారీగా ఎగసిపడుతున్నాయి. అయితే మంటలకు కారణాలు తెలియరవడంలేదు. నిన్న మధ్యాహ్నం నుంచి అడవిలో మంటలను గమనిస్తున్నట్టు స్థానికులు తెలిపారు. దీంతో పోలీసులు, అటవీ, అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. ఇటీవల అటవీ ప్రాంతాన్ని నేవీ రాడార్ అధికారులు మ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎంతమేర అటవీ ప్రాంతం నష్టమైంది అనే విషయాన్ని అధికారులు తేల్చాల్సి ఉంది. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.అటవీ ప్రాంతంలో కార్చిర్చు రేగడం ఇది ఒక్కసారే కాదు. ఇంతకు ముందు కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి.

## కమనీయం.... లక్ష్మీనృసింహుడి కల్యాణం...

### వాడపల్లి క్షేత్రం లోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో వైభవంగా స్వామి వార్ల కళ్యాణోత్సవం

### - పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

దామరచర్ల, నవంబర్ 29,( ప్రజాజ్యోతి ): దామరచర్ల మండలంలోని ప్రసిద్ధి చెందిన సంఘుమ క్షేత్రమైన వాడపల్లిలో శుక్రవారం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో స్వామివార్ల మాస కళ్యాణ మహెూత్సవం శాస్త్రవేత్తంగా కన్నుల



పండుగగా నిర్వహించారు. స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహించే కళ్యాణ మహెూత్సవాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) కళ్యాణ మహెూత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామివారికి పట్టు



వస్త్రాలు సమర్పించారు. కళ్యాణం అనంతరం స్వామివార్లను ఆలయ వీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కళ్యాణ మహెూత్సవాన్ని కన్నులారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాలయాల చైర్మన్లు పొదిల శ్రీనివాస్, కొందూటి సిద్దయ్య, ఆనంద్, దుర్గా, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## డిసెంబర్ 2న మిర్యాలగూడలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

### -చింతపల్లి బయన్న

నార్కట్ పల్లి నవంబర్ 29( ప్రజా జ్యోతి) సిపిఎం జిల్లా మహాసభలు డిసెంబర్ 2.3.4 తేదీలలో మిర్యాలగూడలో జరుగుతున్నాయని డిసెంబర్ 2న మిర్యాలగూడలో




భారీ బహిరంగ సభ మహా ప్రదర్శన జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి చింతపల్లి బయన్న పిలుపునిచ్చారు.

శుక్రవారం నార్కెట్ పల్లి మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చింతపల్లి బయన్న మాట్లాడుతు మిర్యాలగూడలో డిసెంబర్ 2న సిపిఎం ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని దీనికి మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించి రానున్న కాలంలో పోరాటాలు నిర్వహిస్తందుకు ఈ మహాసభలో చర్చించడానికి వేదిక కానున్నదని అన్నారు. మండలంలో సాగునీరు సమస్యపై మరియు కార్మికుల సమస్యలపై అనేక సమస్యలపై పోరాడి సాధించుకున్న చరిత్ర సిపిఎం పార్టీది అని అన్నారు రానున్న కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల మాజీ కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కమిటీ సభ్యులు దండు రవి, ఆమనగంటి ఐలయ్య, నాయకులు అర్ధం శ్రీనివాస్, మైసయ్య, యాదయ్య, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల సంక్షేమ హాస్టల్స్ గురుకులాలలో వరుస ఘటనలపై ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ రేపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు బంద్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 29(ప్రజాజ్యోతి): ఎస్ ఎఫ్ ఐ,ఏ ఐ ఎస్ ఎఫ్ పి డి ఎస్ యు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి పి డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ,రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు,విద్యార్థుల మరణాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే
వామపక్ష విద్యార్థి సంఘాలు,రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి సమీక్ష చేయాలని,తక్షణ చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాలు కోరారు.రాష్ట్రంలో వరుస ఘటనలు జరిగిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని నారయణ పేట జిల్లాలో ఘటన జరగిన వెంటనే డిఇఓ ను సస్పెండ్ చేసి వనపర్తి డిఇఓగా నియమించారని కఠిన చర్యలు తీసుకోలేదు.మధ్యాహ్న భోజనానికి ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న నిధులు సరిపోవడం లేదు.తక్షణమే నిధులు పెంచి ఇవ్వాలి.సంక్షేమ వసతిగృహాలు,గురుకులాలుం,ఆశ్రమ పాఠశాలలో ప్రధానంగా ట్రైబల్ వెల్ఫేర్ ఆసిసి ద్వారా నాసిరకం నరుకులు సరఫరా చేస్తున్నారు.జిసిసి పై విచారణ జరిపించాలని కోరుతున్నాము.అలాగే సరుకులు సరఫరాలో నిర్లక్ష్యం చేస్తున్న ఆసిసి మేనేజర్స్ పై చర్యలు తీసుకోవాలి.పెంచిన మెస్,కాస్మోటిక్ బిల్లులను తక్షణమే విడుదల చేయడం లేదు.డైలీవేజ్ వర్కర్లు ను ప్రభుత్వం వారి జీతాలు కూడా విడుదల చేయాలని కోరుతున్నాము.రాష్ట్రంలో ఆర్.ఓ. ప్లాంట్స్ అన్ని రిపేర్లలో ఉన్నాయి.వాటిని రిపేర్లు చేయాలని కోరుతున్నాము నాసిరకం భోజనం,సిబ్బంది లేకపోవడంతో తీవ్ర,ఇబ్బందులుఎదుర్కొంటున్నారు.




తక్షణమే ఈ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి కోరుతున్నాము.నవంబర్ 30న రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ కోసం వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిస్తున్నాయి.ఈ బంద్ విద్యార్థులు జయప్రదం చేయాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ,జిల్లా కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్,పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు,శ్రీకాంత్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి అడవులను సందర్శించిన ఫారెస్ట్ అధికారి నాజియా

భువనగిరి,నవంబర్ 28(ప్రజాజ్యోతి) వనదర్శిని,కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఫారెస్ట్ రేంజ్ కరుణ్,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ తో పాటు కలిసి జిల్లాలోని అటవీ ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యతను విశిష్టతను ఉ






ఆఫీసర్స్ నవభారత్,యూత్ అసోసియేషన్ సంయుక్తంగా శుక్రవారం,నరసింహ అరణ్యం ఆంజనేయ అరణ్యం తోపాటు యాదగిరిగుట్ట,నర్సరీ సందర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో,కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు మరియు,విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు వైటి డిఏ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నజియా,ప్రిన్సిపల్ ఎన్ చంద్రమౌళి,యూత్ అధ్యక్షుడు సరగడ పయోగాలని,అటవీహక్కుల చట్టాలపై విద్యార్థులకు వివరించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్, క్లుప్తంగావివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో,యాదాద్రి వైటి డిఏ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నజియా, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ ఎన్ చంద్రమౌళి,నవభారత్ యూత్ అధ్యక్షుడు సరగడ కరుణ్,యూత్ సభ్యులు,ఫారెస్ట్ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

### చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

### మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవితా సాగర్

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 29, (ప్రజాజ్యోతి) : బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఆపదలో పార్టీ అండగా ఉంటుందని గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవితా సాగర్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో ఇటీవల చనిపోయిన బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. అనంతరం వసుకుల చిన్న మల్లయ్య కుటుంబానికి 15వేల రూపాయలు, చాడ ఎల్లమ్మ కుటుంబానికి 10 వేలు, ఎర్ర మల్లమ్మ కుటుంబానికి పదివేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా శివరాత్రి కవితా సాగర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎల్లప్పుడూ పార్టీకి అండగా ఉంటున్నారని, అందుకే వారికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాదేవి సత్తయ్య, ఉపాధ్యక్షుడు మహిళా రాజేందర్ రెడ్డి, కార్యదర్శి ఏర్పుల సైదులు, మాజీ సర్పంచ్ మైళా యాదవ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఎర్ర శ్రీశైలం, బిఆర్ఎస్వి నియోజకవర్గ కార్యదర్శి గుమ్మల్ల ప్రవీణ్, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగుల చిరంజీవి, నాయకులు రాచకొండ రాజు, గంగాదేవి నరసింహ, ఏర్పుల గాలయ్య, వసకుల ముత్యాలు, గంగాదేవి కిష్టయ్య, గంగాదేవి స్వామి, బొల్లం ఎల్లయ్య, ఎర్ర సురేష్, చాడా నరసింహ, ఎర్ర రాంబాబు, సయ్యద్ అలీ, ఏనుగుల లింగస్వామి, ఏనుగుల మచ్చేందర్, వశుకుల రాములు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి



## పదిలో గ్రేడింగ్ విధానాన్ని ఉన్నపళం గా రద్దు చేయడం సరికాదు

### – రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్

మిర్యాలగూడ, నవంబర్ 29,( ప్రజాజ్యోతి ): పదవ తరగతి పరీక్షల మార్పును ప్రభుత్వం ఉన్నఫలంగా ప్రకటించడం సరైంది కాదని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్ అన్నారు. శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ ఇప్పటికే సిలబస్ 80 శాతం పూర్తయిందని, పాత విధానంలోనే విద్యార్థులు సంసిద్ధులయ్యారన్నారు. పాత మూల్యాంకన విధానంలో చదివి ప్రాజెక్టు వర్క్ కూడా పూర్తి చేశారని అన్నారు. మొదటిసారి బోర్డు పరీక్ష రాసేందుకు అసలే విద్యార్థులు కంగారు



పడతారని ప్రభుత్వం ప్రకటించిన ఈ మార్పుతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతారని అన్నారు. మారిన విధానాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు చేయాలని కోరారు. గ్రేడింగ్ విధానం రద్దు చేయటం సరైనదే అయినప్పటికీ విద్యా సంవత్సరం ప్రారంభంలో నిర్ణయం తీసుకుంటే బాగుండేదని పరీక్షలు సమీపిస్తున్న ఈ సమయంలో తీసుకోవడం వలన విద్యార్థులు ఆందోళనకు గురి అవుతారని అన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలని కోరారు. సీసీఈ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

ఆలేరు, నవంబర్ 29 (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి బిజెపి పార్టీ చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తే భయపడేది లేదని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్, నంద గంగేష్ అన్నారు. ఎస్సీ, ఎస్టి, బీసీ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారంతో మృతి చెందిన విద్యార్థులకు సానుభూతి తెలియజేస్తూ గురుకులాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ




శుక్రవారం హైదరాబాద్ దామోదర సంక్షేమ భవన్, మాసబ్ ట్యాంక్ వద్ద బిజెపి తలపెట్టిన ధర్నాకు తరలి వెళ్తున్న ఆలేరు మండల బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అసాధ్యమైన హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన పార్టీ హామీల అమలులో విఫలమైందని, రైతులు, మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా ప్రజలను పక్కదోవ పట్టించేందుకు హైడ్రా అంటూ మూసి సుందరీ కరణ పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. హామీలు అమలు చేయకపోతే రాష్ట్రంలో బిజెపి పార్టీ ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు. అరెస్టు అయిన నాయకులు కామటి హరికృష్ణ, బందెల సుభాష్, తునికి దశరథ, ఐడియా శ్రీనివాస్, వర్ధమాన్ నరేందర్, సందీప్, వడ్డేపల్లి కిషన్, ఎగ్గిడి సంపత్ తదితరులున్నారు.

# అనుమతుల పేరుతో అక్రమ ఇసుక రవాణా

### అక్రమ రవాణకు అడ్డాగ మారిన అనాజీపురం
### చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

చింతపల్లి నవంబర్ 29(ప్రజాజ్యోతి): ప్రభుత్వ నిబంధనలు బేకారత్ చేస్తూ అక్రమ ఇసుక రవాణాకు తెరలేపారు. చింతపల్లి మండలం అనాజీపురం (నందిగడ్డ)గ్రామంలో అనుమతుల పేరుతో జోరుగా ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక తరలిస్తున్న అధికారులు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానం వ్యక్తమౌతుంది. అయితే చింతపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు మాల్ పట్టణం వరకు శాండ్ టాక్సీ పేరుతో ఆన్లైన్ లో అనుమతులు తీసుకొని ఇసుక రవాణా చేస్తున్నారు. ఇదే అదునుగా చేసుకొని కొందరు ఎలాంటి అనుమతులు లేకుండ ట్రాక్టర్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. హోమంతాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అనాజీపురం (నందిగడ్డ) గ్రామంలో ఉన్న ఇసుక రీచ్ నుండి నిత్యం పద్దుల కొద్దీ ఇసుక రవాణా జరుగుతుంది. అయితే అదే అదునుగా చేసుకున్న కొందరు అక్రమార్కులు మాత్రం ఎలాంటి అనుమతి లేకుండా అనుమతులు ఉన్న ట్రాక్టర్ల మధ్య నుండి అధికారుల కన్నుగప్పి ఇసుక తరలిస్తున్నారు. ఏకంగా నందిగడ్డ గ్రామంలో రాత్రి పగలు అనే తేడాలేకుండా ఇసుక తరలిస్తున్నారు. దీంతో వాగు చుట్టుపక్కల ఉన్న పంట పొలాలకోసం వేసుకున్న బోర్లు అడగంటి పోతున్నాయంటే ఆశ్చర్యం లేదు. అయితే రోజుకి ఒక ట్రాక్టర్ కి ఒక్క ట్రిప్పు మాత్రమే అనుమతి ఉంటుంది కానీ అదే అనుమతి పేరుతో రెండు మూడు ట్రిప్పులు తరలిస్తున్నారని జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈ అక్రమ రవాణా ప్రభుత్వ కార్యాలయలకు దూరంగా కాదు ఏకంగా పోలీస్టేషన్ ముందునుండే రవాణా జరుగుతుంది. ఇసుకకు సంబందించిన అధికారుల పర్యవేక్షణ లోపమే మూల కారణం. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాల బంద్ ను విజయవంతం చేయండి

నాంపల్లి, నవంబర్, 29(ప్రజా జ్యోతి): శుక్రవారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం నాంపల్లి లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కమ్మంపాటి శంకర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాశరకమైన కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు.

గురుకులసంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురవుతున్నారు. అలాగే ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. సెప్టెంబర్ 30న జరిగే రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ ను విజయవంతం చేయాలని విద్యార్థులకు పాఠశాలల యజమాన్యాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవదీప్ ఎస్ఎఫ్ఐ మోడల్ స్కూల్ అధ్యక్ష కార్యదర్శులు విశ్వతేజ నాయక్ ,కుమారస్వామి,




జైపాల్ , నితిన్, మల్లికార్జున్, రంజిత్ రెడ్డి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక పాలసీ మాటున అక్రమ ఇసుక రవాణా కుంభకోణం.

నాగారం నవంబర్ 29 ప్రజా జ్యోతి. మన ఇసుక మన వాహనం పాలసి మాటున అక్రమ ఇసుక రవాణా



జోరుగా సాగుతుందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్కడ నియమించబడిన ఎస్ ఆర్ ఓ ట్రాక్టర్ నెంబర్ తో స్లాట్ బుక్ చేసుకొని వాహనాన్ని రించ్ లోకి అనుమతించి. తిరిగి ట్రాక్టర్ లోడ్ అయ్యి బయటకు వెళ్లేటప్పుడు ఫోటో తీసి ఆన్లైన్ లో నమోదు చేయాలి. బుకింగ్ చేసుకున్న స్థలానికి చేరుకున్న తర్వాత వచ్చిన ఓటీపీని తిరిగి ఎంటర్ చేసిన అన్ లోడుకు అనుమతించాలి. ఎస్ ఆర్ ఓ మామూళ్ల మత్తులో పడి ఇవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇసుక అక్రమ రవాణాకు వత్తాసు పలుకుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక పాలసీని అడ్డుపెట్టుకొని పెట్టుకుని అక్రమ ఇసుక రవాణా దారులు రెచ్చిపోతున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ ఇసుక రవాణాపై ఉక్కు పాదం మోపాలని మండల ప్రజలు కోరుతున్నారు. అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తున్న ఎస్ ఆర్ ఓ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఏడాదిలోపే అధికార కాంగ్రెస్ పై ప్రజల అసంతృప్తి : బిఆర్ఎస్

రాజాపేట, నవంబర్ 29 (ప్రజా జ్యోతి) ఎన్నికల హామీలు నెరవేర్చకుండా, ప్రజల సమస్యలు పరిష్కరించకుండా, ఒక్క రూపాయి కూడా అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో రాజపేట మండలంలో ఏడాది పాలన గడవకముందే అధికార కాంగ్రెస్ పార్టీపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. శుక్రవారం రాజపేట మండలంలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇచ్చిన ఎన్నికల ముందు హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా ఆందోళనకు టిఆర్ఎస్ మద్దతు పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండలం సెక్రెటరీ జనరల్ సందిలా భాస్కర్ గౌడ్, రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, ఎస్సి సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్ని గ్రామాల నుండి పార్టీ శ్రేణులు, ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భువనగిరిలో జరిగే దీక్షా దివస్ కు తరలి వెళ్లారు.



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
శనివారం, 30 నవంబర్ 2024

## ప్రవీణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మానవతారాయ్ కి నైతికత లేదు

### బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్

గరిడేపల్లి,నవంబర్ 29(ప్రజా జ్యోతి):
ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మానవతారాయ్ కి నైతికత లేదని బిఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ అన్నారు.శుక్రవారం హుజూర్ నగర్



నియోజకవర్గం గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక గొప్ప ఆలోచన కలిగిన నాయకుడని, గతంలో సెక్రటరీగా ఉన్నప్పుడు గురుకుల పాఠశాలలను ప్రపంచంలోనే ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ గురుకుల పాఠశాలలు చాలా తక్కువగా ఉన్నాయని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఒప్పించి వందల నూతన హాస్టల్స్ మంజూరు చేయించి,మైనారిటీ బీసీలకు కూడా వేరు వేరు హాస్టల్స్ ఉండేలా నూతన హాస్టల్స్ ను మంజూరు చేశారన్నారు.ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఇకనైనా నీ బుద్ధి మారకుంటే గురుకుల పాఠశాలలో చదివే పిల్లల తల్లిదండ్రులే నీకు సమయం చూసి బుద్ధి చెప్తారన్నారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ విద్యార్థి నాయకులు పల్లెపంగు నాగరాజు,షేక్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి

అనంతగిరి నవంబర్29 ( ప్రజా జ్యోతి)
కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని శాంతినగర్ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం...లక్కవరం






గ్రామానికి చెందిన ఫణితి ఎలీషా (64) సం.లు,అతను శాంతినగర్ గ్రామంలో,రోడ్డు దాటుతుండగా కోదాడ వైపు నుండి ఖమ్మం వైపు వెళ్తున్న కారు నెంబర్ ఏపీ 11 ఏ ఎమ్ 0819, గల కారు అతివేగంతో వచ్చి వ్యక్తి ని ఢీ కొట్టినట్లు తెలిపారు. డ్రైవరు చింతమళ్ళ నరసయ్య తన కారును అజాగ్రత్తగా నడిపి ఎలిశాను ఢీకొట్టడంతో, తలకు,ఇతర చోట్ల బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు తీరపయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## కేజ్జమ్మ చేస్తున్న అక్రమాలపై ఆందోళన చేసిన ఆర్పీలు

### కేజ్జమ్మ చేస్తున్న అక్రమాలు అరికట్టాలి

కోదాడ టౌన్, నవంబర్ 29( ప్రజా జ్యోతి):
కేజ్జమ్మ చేస్తున్న అక్రమాలపై ఆర్పీలు పట్టణంలోని మెప్మా



కార్యాలయంలో శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె చేసిన అక్రమాలను చెబుతూ మాట్లాడారు. ఫేక్ సమ భావన సంఘాలను ఏర్పాటు చేసి బ్యాంకులతో కుమ్మక్కయి అనేక లక్షల రూపాయలను కొల్లగొట్టింది అని ఆరోపణ చేశారు. అంతేకాకుండా కమిషనర్ రామాంజనేయులు అనేకమంది కమిషనర్ల సంతకాలను ఫోర్జరీ చేసి అనేక మందిని మోసం చేసింది అని తెలిపారు. పట్టణంలోని 21వ వార్డులో ఆశ వర్కర్ గా పనిచేయాలి కానీ బినామీలను పెట్టి ఉద్యోగం చేస్తూ ఆర్పీగా రావాలి అని రాజకీయ నాయకుల అండదండల తోటి మెప్మాలో పనిచేస్తున్న అధికారులను ఆర్పీగా పెట్టకపోతే కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తానని బెదిరిస్తుంది. సంఘాలపై పెత్తనం చేస్తున్న చింతా కెజ్జమ్మ ఆగడాలను అరికట్టాలని అధికారులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు ప్రమీల, పర్వీన్, సత్యకుమారి, నాగమణి, నాగలక్ష్మి, అనిత, లలిత, స్వాతి, చంద్రిక, ఆర్ అనిషా, సైదమ్మ, అఖిల, సాయమ్మ, శిరీష, గుంజరాణి, మహేశ్వరి, ధనలక్ష్మి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఫేక్ ఎంసిపి ల తో నిందలు మెప్మా ఉద్యోగులపై మోపడం సమంజసం కాదు....

యూనియన్ బ్యాంకు సింబల్ తో ఫేక్ ఎం సి పి చేయించి కమిషనర్ సంతకం ఫోర్జరీ చేసి ఆ నిందలు మెప్మా ఉద్యోగులపై మోపడం సమంజసం కాదని వివరణ ఆన్లైన్ ఎం సి పి ... కక్షపూరితంగా మెప్మా ఉద్యోగులను ఇరికించడం తప్పా... ఈ ఎం సి పి కి మెప్మా సిబ్బందికి ఎలాంటి సంబంధం లేదని మెప్మా సిబ్బంది తెలిపారు. ఆమెపై అనేక ఆరోపణలు రాగా నేను ఆశ వర్కర్ ని అంటూ పత్రికలకు స్టేట్మెంట్లు ఇస్తూ తప్పించుకుంటుంది.

## మసీద్ ఇమామ్ ను సన్మానించిన కమెటీ సభ్యులు

భువనగిరి,నవంబర్ 29(ప్రజాజ్యోతి)
భువనగిరి,పట్టణం లోని ఇస్లాంపూర,ఉస్మానియా మసీద్ లో బాఖీయతుల్లాహ్ ఇమామ్ గా సేవలందిస్తూ, 25సంవత్సరాలు పూర్తి



చేసుకున్న సందర్భంగా మసీద్,కమెటి సభ్యులు సీనరి అందజేసి,శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఇస్లాంపూర యూత్ సభ్యులు మరియు,మసీద్ కమెటీ మెంబర్ ఎండీ ఇస్తియాక్ మాట్లాడుతూ,గత 25, సంవత్సరాలుగా ఒకే చోట మసీద్ లొ,ప్రార్ధనలు నిర్వహిస్తూ మసీద్ కి వచ్చే ప్రజలకు దిశా నిర్దేశం చేస్తూ మొహమ్మద్ ప్రవక్త అడుగు జాడల్లో నడవాలని



ముస్లిం మైనారిటీ లు ప్రతి రోజు నమాజు,చదివేల కృషి చేయడం సంతోషకరమైన విషయమని అన్నారు.అదే విధంగా ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చి దిద్దారని అన్నారు. అలాగే మసీద్,ఇమామ్ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషం గా ఉండాలని ముమ్ముందు తన సేవలను ఇలాగే కొనసాగించాలని అల్లాహ్ ని కోరుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఇస్లాంపూర యూత్ మరియు కమెటీ,సభ్యులు ఎండీ అసదుల్లాహ్,ఎండీ ఇంతియాజ్ ఎండీ ఆసిఫ్,ఎండీ ఆసిమ్ ఎండీ ఆమెర్,ఎండీ ఖలీల్ ఎండీ ఆరిఫ్ ఎండీ షేరు,ఎండీ రాషెద్, ఎండీ నసీమ్,ఎండీ షకీల్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

**- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జటావత్ రవి నాయక్**

తిరుమలగిరి (సాగర్), నవంబర్ 29, (ప్రజాజ్యోతి):
మిర్యాలగూడలో జరిగే సిపిఎం పార్టీ నల్లగొండ జిల్లా 21వ మహాసభలను




విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జటావత్ రవి నాయక్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన కమ్యూనిస్టు పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల అధ్యక్షులు వేములకొండ పుల్లయ్య, మండల కమిటీ సభ్యులు షేక్ చాంద్ పాషా, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్, సముద్రాల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు సదస్సుకు తరలిన కర్షకులు

హాలియా,నవంబర్29(ప్రజా జ్యోతి) :
తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ లో 29,30 రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న రైతుల పండుగకు అనుముల మండలం నుండి పలువురు రైతులు శుక్రవారం తరలి వెళ్లారు.ఈ సందర్భంగా హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి జెండా ఊపి బస్సు ర్యాలీ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సదస్సుల్లో ఆధునిక వ్యవసాయ సాగుతోపాటు ఆదర్శ రైతుల పంటల ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇట్టి ప్రదర్శనల ద్వారా రైతులు వ్యవసాయ సాగులో మరిన్ని మెలుకువలు సాధించవచ్చు అన్నారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరిత,మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్,ప్యాక్స్ చైర్మన్ రిక్కల మధుసూదన్ రెడ్డి,ఏవోలు, ఆయా గ్రామాలకు చెందిన ఆదర్శ రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులు ఉన్నారు.



# మంచి భోజనం, మంచి విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో భోజనాలను తనిఖీ చేసిన తాసిల్దారు కృష్ణ

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 29, (ప్రజాజ్యోతి) : విద్యార్థులకు మంచి భోజనం మంచి విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని సంస్థాన్ నారాయణపురం





మండల తహసీల్దార్ మామిడి కృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం భోజనాలను తనిఖీ చేశారు. భోజనశాలను, కిరాణా సామాగ్రిని, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. భోజనం, పప్పు, కూరలు, గుడ్ల నాణ్యతను పరిశీలించి అక్కడే విద్యార్థులతో పాటు భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భోజనం అందించాలని సూచించారు. జాగ్రత్తగా వంటలు చేయాలని ఏమాత్రం అలసత్వం వహించిన చర్యలు తప్పమన్నారు. అదేవిధంగా విద్యార్థులకు మంచి చదువును నేర్పించాలని, ప్రభుత్వ లక్ష్యానికి అందరం కలిసి పని చేయాలని సూచించారు.

# డిసెంబర్ 30న జరిగే సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయాలి

ఆలేరు, నవంబర్ 29 (ప్రజాజ్యోతి): డిసెంబర్ 30న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆలేరు పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో డిసెంబర్ 30న పార్టీ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు ప్రజలు, మేధావులు, పార్టీ సానుభూతిపరులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, నాయకులు చౌడబోయిన పరుశరాములు, గీరబోయిన సామి, తెడ్డు ఆంజనేయులు, దార కోటయ్య, బొడ్డు ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



# సరిహద్దు వెంట పటిష్ఠంగా పోలీసు నిఘా - ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**ప్రజలకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించాలి**

**పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా పై ఉక్కుపాదం**

**బాధ్యతాయుతంగా పనిచేసే సిబ్బంది అండగా ఉంటాం**

**పులిచింతల ప్రాజెక్టు భద్రత పరిశీలన**

**చింతలపాలెం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ**

చింతలపాలెం నవంబర్ 29 (ప్రజాజ్యోతి) : సరిహద్దు వెంట నిఘా పటిష్ఠంగా ఉంచాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. పోలీస్ స్టేషన్ తనిఖీల్లో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ









సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం చింతలపాలెం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది యూనిఫాం, పరేడ్ ను పరిశీలించారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలు, కేసుల్లో సీజ్ చేసిన వాహనాల శ్రేణిని తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్, ఫిర్యాదు నిర్వహణ, స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించారు. చింతలపాలెం మండలం కృష్ణ నది పరివాహక ప్రాంతం కావడం వల్ల ఆంధ్రా రాష్ట్ర సరిహద్దు ఎక్కువగా ఉన్నదని, సరిహద్దు వెంట నిఘా పటిష్ఠంగా ఉంచాలని, మండలంలో సీసీ కెమెరాలు ఎక్కువగా ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. బియ్యం, అక్రమ మద్యం అక్రమ రవాణా జరగకుండా నిరోధించాలని, అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. సరిహద్దు గ్రామాల్లో పెట్రోలింగ్ పెంచాలని, డయల్ 100 కాల్స్ పై సిబ్బంది వేగంగా స్పందించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించాలని, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పాలని సూచించారు. ప్రజలు సైబర్ మోసాలకు గురి కాకుండా అవగాహన కల్పించాలని. బాధ్యతాయుతంగా పనిచేసే సిబ్బందికి రివార్డ్స్, ప్రోత్సాహకాలు ఉంటాయని తెలిపారు. అనంతరం పులిచింతల ప్రాజెక్ట్ ను పరిశీలించి, ప్రాజెక్ట్ భద్రత సమీక్షించారు. సరిహద్దుల్లో వాహనాల తనిఖీలు క్షుణ్ణంగా చేయాలని సూచించారు. అంతక ముందు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కు కోదాడ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, ఎస్సై అంతి రెడ్డి, స్టేషన్ సిబ్బంది గౌరవ వందనం తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, డిసిఆర్బి ఎస్సై యాకూబ్, సీసీ సందీప్, అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అక్రమంగా అరెస్టు చేసిన అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ పూనెం రమేష్ ను వెంటనే కోర్టులో హాజరు పరచాలి

**–ధరావత్ రవి, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, కొక్కిరేణి గ్రామ శాఖ కార్యదర్శి**

మునగాల నవంబర్ 29 (ప్రజా జ్యోతి):– సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ పూనెం రమేష్ అనారోగ్యంతో ఇల్లందు మండలం మర్రిగూడెం పంచాయితీ ఎల్లాపురం గ్రామంలో తన ఇంటి వద్ద ఉండగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని దరావత్ రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కామ్రేడ్ పూనెం రమేష్ కు ఎలాంటి ప్రాణహాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం పనిచేసే విప్లవకారులపైన ప్రభుత్వం చేస్తున్న అక్రమ నిర్భంధానికి వ్యతిరేకంగా ప్రజల పోరాడాలన్నారు. ఆదివాసీలు, గిరిజనులు, ప్రజల ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం ప్రజలందరూ కృషి చేయాలని కోరారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఈ ప్రాంతంలో అనేక ప్రజా సమస్యలపైన, రైతాంగ సమస్యలపైన అనేక పోరాటాలను కొనసాగించిందన్నారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ పైన, పార్టీ నాయకత్వంపైన ప్రభుత్వాలు, పాలకులు అక్రమ నిర్బంధాన్ని ప్రజలు, మేధావులు ఖండించాలని కోరారు.



# ఐకెపి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి... తహసిల్దార్ హిమబిందు

అనంతగిరి నవంబర్29 ( ప్రజా జ్యోతి) ఐకెపి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ హిమబిందు అన్నారు. వాయిలసింగవరం గ్రామంలోని ఐకెపి



కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ధాన్యాన్ని ఎండ బెట్టి తూరపాల పోసి నాణ్యత ప్రమాణాలు పాటించి కేంద్రాలకు వడ్లు తీసుకురావాలని అన్నారు. వాయిలసింగవరం గ్రామంలోని సాంబమసూర వరి ధాన్యాన్ని అమీనాబాద్ ఐకెపి కేంద్రం వాళ్లు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిసి యేసు, ఏఈవో అన్వేష్, అమీనాబాద్ ఐకెపి వివో ఏ శైలజ, ఇరుగు భారతమ్మ ,రైతులు కొల్లుసుబ్బారావు, గద్దె రామారావు ,కంటు కిష్టయ్య,వేముల పుల్లయ్య, బుర్రా పెదవెంకన్న, చుండూరు సాంబశివరావు, గుండ్లపల్లి వెంకన్న,సత్యనారాయణ, చింతకాయల కొండయ్య,రేవూరి కొండయ్య,బుర్రా మోహన్రావు,అల్లు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## గోండ్రియల సొసైటీలో ఘనంగా రైతు పండుగ

అనంతగిరి నవంబర్29 ( ప్రజా జ్యోతి) ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా గోండ్రియల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం రైతే రాజు అనే నినాదంతో రైతు పండుగను ఘనంగా నిర్వహించారు.



అనంతరం సొసైటీ చైర్మన్ ఏన్.ఉషారాణి మాట్లాడుతూ సహకార సంఘాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వాడకొప్పుల పూర్ణయ్య,సొసైటీ డైరెక్టర్లు,సొసైటీ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీగా పని చేసే ఉద్యోగులకు సమాజంలో మంచి గుర్తింపుతో పాటు గౌరవం పెరుగుతుంది

### డి ఎం హెచ్ ఓ కోట చలం

కోదాడ టౌన్ ,నవంబర్ 29 (ప్రజా జ్యోతి): కోదాడ: ఉద్యోగులు నిజాయితీగా ప్రజలకు మంచి



సేవలందించినట్లయితే మంచి గుర్తింపుతో పాటు గౌరవం పెరుగుతుందని సూర్యాపేట జిల్లా డిఎం అండ్ యచ్ఓ కోటచలం అన్నారు శుక్రవారం పట్టణంలోని స్థానిక కిడ్స్ కళాశాలలో డిప్యూటీ డియం అండ్ హెచ్ ఓ నిరంజన్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమాని నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ కోటచలం ముఖ్యఅతిథిగా పాల్గొని సన్మాన గ్రహీత నిరంజన్ ను గజమాల శాలువా తో సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులంతా సర్వీస్ అయి-ంపోయిన తర్వాత పదవి విరమణ పొందవలసిన వారేనని ఉద్యోగులు సర్వీసులో ప్రజలకు మంచి సేవలు అందించినట్లయితే సమాజంలో గుర్తింపుతో పాటు గౌరవం పెరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం సుదర్శన్, యతాకుల మధుబాబు ,బొల్లేపల్లి భాస్కర్ రాజు ,భూతరాజు సైదులు, చెరుకు యాదగిరి, ఇందిరాలరామకృష్ణ ,మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడు ప్రమాదంలో యువకుడు మృతి

చింతపల్లి నవంబర్ 29 (ప్రజాజ్యోతి) రోడు ప్రమాదంలో య-ువకుడు మృతి చెందిన ఘటన చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో



చోటుచేసుకుంది. ఎస్సై యాదయ్య తెలిపిన వివరులిలా ఉన్నాయి.చింతపల్లి మండలం గడియాగౌరారం గ్రామానికి చెందిన చెట్టిమల్ల విక్రమ్(19) నవంబర్ 28న సాయంత్రం ఏడు గంటల సమయంలో గడియాగౌరారం గ్రామం నుండి మోటర్ సైకిల్ పై చింతపల్లి గ్రామానికి వస్తున్న తరుణంలో మార్గమధ్యలో ఆర్ఆర్ కాలనీ సమీపంలో గడియాగౌరారం గ్రామానికి చెందిన టాక్టర్ డ్రైవర్ గుణమోని ఐలయ్య అతి వేగంగా, అజాగ్రతతో ట్రాక్టర్ నడపడంతో విక్రమ్ నడుపుతున్న మోటర్ సైకిల్ నీ బలంగా డీకొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయని చికిత్స కోసం ధవఖానకు తరలించే తరుణంలో మార్గ మధ్యలో మృతి చెందీనట్లు పిర్యాదులో పేర్కొన్నారు.మృతుడి తండ్రి చెట్టిమల్ల వెంకయ్య నవంబర్ 29 నాడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యాదయ్య తెలిపారు.

# మానసికంగా, శారీరకంగా విద్యార్థులు ఉండాలి

ఆలేరు, నవంబర్ 29 (ప్రజాజ్యోతి): విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి అండర్ 14 పుట్ బాల్ బాల బాలికల ఎంపిక శుక్రవారం ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వస్పరి శంకరయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా, మానసికంగా, సోషల్ గా, ఎమోషనల్ గా దృఢంగా తయారవుతారని అన్నారు. విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠశాలల సమన్వయ కార్యదర్శి బెజ్జం బాలకృష్ణ, క్రీడల ఆర్గనైజింగ్ కార్యదర్శి గడసంతల మధుసూదన్, మండల విద్యాధికారిని లక్ష్మి, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యారాలు మంజుల, వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య, మాదాసు జోసెఫ్, తునికి చంద్రశేఖర్, రేటా వసంతకుమారి, భావన, భాస్కర్, మల్లేష్, మధు, నాగరాజు, సంపత్, నాగలక్ష్మి, బాలాజీ తదితరులు ఉన్నారు.




# మల్లారెడ్డి యూనివర్సిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు డెంగ్యూ,మలేరియా జ్వరాలపై అవగాహన

గరిడేపల్లి,నవంబర్ 29(ప్రజా జ్యోతి): మల్లారెడ్డి యూనివర్సిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు డెంగ్యూ,మలేరియా జ్వరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించించారు.శుక్రవారం




సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బిఎస్సి డిగ్రీ కోర్సు విద్యార్థినిలు గ్రామీణ కృషి అనుభవం కార్యక్రమం రావెలో భాగంగా డెంగ్యూ, మలేరియా జ్వరాలపై కారణాలు, లక్షణాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.వైరస్ సోకినా దోమ ద్వారా డెంగ్యూ జ్వరం వ్యాపిస్తుందని,వైరస్ వెస్ట్ నైల ఇన్ఫెక్షన్ మరియు పసుపు జ్వరంకీ కారణమై వైరస్ వల్ల సంభవిస్తుందన్నారు.అధిక జ్వరం,తలనొప్పి,కాలు వెనక నొప్పి,కండరాల నొప్పి,అలసట వికారం,వంతులు,చర్మంపై దద్దులు తెలికపాటి రక్తస్రావం తగు లక్షణాలు ఉంటాయన్నారు.మలేరియా జ్వరం ప్లాస్మోడియం ప్రోటోజో వాన్ పరన్నాజీవి వల్ల మరియు అనాఫిల్లిస్ ఆడ దోమ ద్వార వ్యాపిస్తోందన్నారు.పిల్లలు మరియు గర్భిణి స్త్రీలు అత్యధికంగా అనారోగ్యాలకు గురై,మరణాల రేటు సంభవిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్సీ డిగ్రీ విద్యార్థినీలు గీతికా, హిరణ్మయి,హరిణి,నందిని, కృష్ణవేణి,మేఘన,శ్రీవర్తిని లావణ్య,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

### 2.50 లక్షల ఎల్ఓసి అందజేత

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 29, (ప్రజాజ్యోతి) : పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం



ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శుక్రవారం నూకం జంగయ్య కుమారుడు రామ్ చరణ్ అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండగా ముఖ్యమంత్రి సహాయం నిధి నుంచి రెండున్నర లక్షల రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ పేదలకు వైద్యం విద్య వంటివి అందించడంలో ప్రభుత్వం ఉంటుందని వివరించారు. ప్రజల కోసమే ప్రభుత్వం పని చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతున్నదని వివరించారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఏర్పుల సుదర్శన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కరెంటోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ సర్పంచ్ లు దోనూరు జయపాల్ రెడ్డి, కొండ్రెడ్డి నరసింహ, నాయకులు మందుగుల బాలకృష్ణ, బిక్షపతి నాయక్, ఉప్పల లింగస్వామి, రాసమల్ల యాదయ్య, జక్కల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని సందర్శించిన రాజగోపాల్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని శాలువతో సన్మానించారు. డిసెంబర్ 7న ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవానికి రావాలని విలేకరులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కోరారు.



## మాలలారా ఏకంకండి సింహగర్జన సభను విజయవంతం చేయండి

మఠంపల్లి నవంబర్ 29 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండల కేంద్రంలో మాల మహానాడు మండల నాయకుడు మామిడి మరియన్న పాత్రికేయ మిత్రులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మాల సోదర సోదరీమణులు



అందరూ 2024 డిసెంబర్ 1న సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్ లో జరగబోయే మాలల సింహగర్జనకు మఠంపల్లి మండలం లో ఉన్న మాలలు అందరు కలిసి లక్షలాదిగా తరలి వెళ్లి మన హక్కులను కాపాడుకునేందుకు భవిష్యత్తు తరాలను ముందుకు నడిపేందుకు విద్య ఉద్యోగం ఉపాధి సామాజికంగా రాజకీయంగా మన హక్కులను కాపాడుకునేందుకు మనందరిపై బాధ్యత ఉంది, కావున ప్రతి ఊరు నుండి జిల్లా దాకా గ్రామ గ్రామాన ప్రతి ఇంటి నుండి తరలి వెళ్దాం బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయ సాధనలో రాజ్యాధికారం కోసం మరో ఉద్యమం కి సన్నద్ధమవుదాం, రాజ్యాంగాన్ని రక్షించుకుందాం రిజర్వేషన్లను కాపాడుకుందాం అని అన్నారు.

## వైభవంగా ఆర్యవైశ్య సంఘం కార్తీక వనసమారాధన

మఠంపల్లి నవంబర్ 29 ప్రజా జ్యోతి

మఠంపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల ఆర్యవైశ్య సంఘం కార్తీక వన సమారాధన శుక్రవారం మండలంలోని అల్లీపురం గ్రామంలో కందె వెంకటేశ్వర్లు మామిడి తోటలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మాశెట్టి అనంత రాములు పాల్గొని బీటెక్ చదివే విద్యార్థులకు హైదరాబాదులో కాచిగూడ ఆర్యవైశ్య హాస్టల్స్ లో





ఉచిత సౌకర్యం కల్పిస్తానని తెలిపారు. మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం స్థలానికి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నిర్మాణానికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంటర్ ఇంజనీరింగ్ విద్యార్థులకు తమ వంతుగా స్కాలర్షిప్ ఇప్పిస్తున్నానని రాబోయే రోజుల్లో కూడా విద్యార్థిని విద్యార్థులకు తమ వంతుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా కార్తీక మాసం సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతం, పరమేశ్వరునికి రుద్రాభిషేకం, పలు సాంస్కృతిక కార్యక్రమంలో ఆటపాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ నాయకులు దాస నాగేశ్వరావు తోట రవి, ఆర్యవైశ్య సంఘ నాయకులు బొగ్గవరపు రాధాకృష్ణమూర్తి, కుక్కడపు కాంతారావు, వస్తేపల్లి ఆంజనేయులు, చీదేళ్ల సత్యనారాయణ, వంగవీటి చిన్న రామారావు, వంగవీటి వేణుగోపాలరావు, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు కుక్కడపు సంధ్యారాణి, కొత్త శ్యామల, చేదేళ్ల స్వాతి, వాసవి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం : జూలకంటి

మిర్యాలగూడ, నవంబర్ 29,( ప్రజాజ్యోతి ):

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతున్నాయని



ఆరోపించారు. దేశంలో మత విద్వేషాలు సృష్టించి ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలను చర్చించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం మహాసభలు నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు చేసేందుకు మహాసభలలో కార్యచరణ రూపొందించనున్నట్లు చెప్పారు. డిసెంబర్ 2న మిర్యాలగూడలో మహాప్రదర్శన, భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్ని వర్గాల ప్రజలు అత్యధికంగా హాజరై జయప్రదం చేయాలని కోరారు. మూడు, నాలుగు తేదీలలో స్థానిక బృందావన్ గార్డెన్లో ప్రతినిధుల మహాసభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు పోలిట్ బ్యూరో సభ్యులు రాఘవులు హాజరవుతారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తుందని ఇప్పటివరకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒకటి కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలన రెండు అడుగులు వెనక్కి ఒక అడుగు ముందుకు అనే రీతిలో ఉందని విమర్శించారు. రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని, ధరణిలో సమస్యలు పరిష్కారం కాలేదని ధ్వజమెత్తారు. అవగాహన లేని కారణంగా పాలన గాడి తప్పుతుందని చెప్పారు అందులో భాగంగానే ఇప్పటివరకు ఇంకా 6 మంత్రి పదవులను నియమించలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిలో ఉన్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరిచి కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలోపే అన్ని సమస్యలను పరిష్కరించాలని ఇచ్చిన హామీలు అమలు పరచాలని కోరారు. వీటి అమలు కోసం భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రవి నాయక్, రాగిరెడ్డి మంగా రెడ్డి, నాగేశ్వర్ నాయక్, రవి నాయక్, ఉన్నం వెంకటేశ్వర్లు, వేణుధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం మౌనం వీడాలి

### ఎం ఎస్ పి ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ

### తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణని వెంటేనే అమలు చేయాలి

అడ్డగూడూర్ నవంబర్ 29 (ప్రజాజ్యోతి )

అడ్డగూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పిఎస్ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం.ఎస్.పి ఉమ్మడి నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగఎం.ఆర్.పి.ఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగహాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను దేశంలోనే మొట్ట మొదటిగా తెలంగాణలో అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్ రెడ్డి గారు వర్గీకరణ ఆలస్యం ఎందుకు చేస్తున్నాడో మాదిగ జాతికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం ఎస్సీ వర్గీకరణ త్వరగా అమలు చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎమ్మార్పిఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ యుద్ధానికి సిద్ధం కావాలి అని పిలుపునిస్తూ ఎమ్మార్పిఎస్ నూతన మండల కమిటీని ఎన్నిక చేయడం జరిగింది ఎం.ఆర్.పి.ఎస్ అడ్డగూడూరు మండల కమిటీ అధ్యక్షులుగా సూరారం రాజు మాదిగ అధికార ప్రతినిధిగా పనుమటి సతీష్ మాదిగ ప్రధాన కార్యదర్శి బాలేంల నరేష్ మాదిగ ఉపాధ్యక్షులుగా జానీ మాదిగకార్యదర్శి జిల్లా రాకేష్ మాదిగ లతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోమహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ,సీనియర్ నాయకులు బోడ యాదగిరి మాదిగ,గుడెపుబాలకృష్ణ మాదిగ, దర్శనలా సతీష్ మాదిగ బాలెంల



మహేందర్ మాదిగ నీర్మాల వెంకటేశ్వర్లు మందుల వెంకటేష్ గూడెపు హరికృష్ణ ముక్కెర్ల సైదులు సూరారం నవీన్ జీవన్ బుర్ర సునీల్ మల్లేష్ తదితరులుపాల్గొన్నారు

# అన్యక్రాంతమైతున్న ప్రభుత్వ భూమిపై అధికారుల సర్వే...

### ప్రభుత్వ భూమి కాపాడాలంటూ అధికారులకు గ్రామస్తుల విన్నపం...

దేవరకొండ, పీఏ పల్లి నవంబర్ 29(ప్రజా జ్యోతి)

అన్యక్రాంతమవుతున్నటువంటి ప్రభుత్వ భూమిపై కొందరు కన్నేసి కబ్జా చేస్తున్నారని ఆరోపణతో సర్వే నిర్వహించినట్లు అధికారులు తెలిపారు పూర్తి వివరాలలోకి వెళితే నల్గొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం దుగ్యాల గ్రామంలో వద్దిర బజార్ కు ఆనుకొని ఉన్నటువంటి 101 సర్వే నెంబరు గల ఎకరం 26 గుంటల బంచరాయి ప్రభుత్వ భూమిని కొందరు భూకబ్జాదారులు కన్నేసి భూమిని కాజేయాలని చూస్తున్నారని ఈ నెల 11వ తారీకు రోజున నల్గొండ కలెక్టర్ కి ఫిర్యాదు అందగా ఇట్టి విషయంపై కలెక్టర్ వెంటనే స్పందించి అధికారులని విచారణ నిర్వహించి తదుపరి వివరణ ఇవ్వాలని అధికారులకు తెలిపారు వెంటనే మండల తహసీల్దార్ సర్వేయర్ గ్రామంలో సర్వే పక్క ఉన్నటువంటి రైతులకు నోటీసులు అందించి శుక్రవారం రోజున సర్వేయర్ శైలజ సర్వే నిర్వహించారు ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్నారని ఆరోపణపై ఈరోజు చేసిన సర్వేలో వాస్తవం ఉందని పూర్తి నివేదికను ఎమ్మార్వో కి అందిస్తామని ఆమె తెలిపారు ఇట్టి విషయంపై గ్రామస్తులు అధికారులను కోరుతూ కబ్జాకు గురవుతున్నటువంటి ప్రభుత్వ భూమిని కాపాడాలని కొందరు రాజకీయ అండదండలతో భూములను కబ్జా చేస్తున్నారని దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి వారిపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తులు అధికారులను కోరుకున్నారు అదేవిధంగా ఈరోజు సర్వే నిర్వహించినందుకు కలెక్టర్ కి అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వారికుప్పల శ్రీరాములు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి

శనివారం, 30 నవంబర్ 2024

## సంక్షేమ పథకాలపై కళాకారులు విస్తృత ప్రచారం

మఠంపల్లి నవంబర్ 29 ప్రజా జ్యోతి

తెలంగాణ సాంస్కృతిక సారధి వేముల శ్రవణ్ టీం లీడర్ ఆధ్వర్యంలో



ప్రజా పాలన ప్రజా విజయోత్సవలలో భాగంగా మఠంపల్లి మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం కళాయాత్ర కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ అధికారి బాణాల శ్రీనివాస్ ఆదేశాల మేరకు కళాకారుడు ఈ కార్యక్రమం చేపట్టారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరం నుండి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కళాకారులు కళా ప్రదర్శన నిర్వహించారు.ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని గుర్తు చేశారు.ఈ ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాన్ని మండలంలోని బక్కమంతులగూడెం,చౌటపల్లి,మండల కేంద్రంలో నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమంలో మండల ఎంపీడీవో,కార్యదర్శిలు ప్రజలు కళాకారులు తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ వేముల శ్రవణ్,గంట బిక్షపతి,నాగలక్ష్మి, రాములు,ప్రియాంక ప్రియదర్శిని, ఇందిరా,తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని సందర్శించిన ఎంఈఓ ఛత్రు నాయక్

గరిడేపల్లి,నవంబర్ 29(ప్రజా జ్యోతి):

శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని కస్తూర్బాగాంధీ





విద్యాలయాన్ని మండల విద్యాధికారి ఛత్రు నాయక్ సందర్శించారు.పాఠశాలలో తరగతి గదులను,వంటగదిని,వాటర్ లీకేజీ ఏమైనా అవుతున్నాయని పరిశీలించి,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగింది.పదవ తరగతి విద్యార్థినీలతో సంభాషించి పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలని,70% డిస్టెన్షన్ లో పాస్ కావాలని అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థినిలు అందరూ అధిక మార్కులు సాధించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించి స్వయంగా విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనం అందించడం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి వై.శైలజ,సి ఆర్పిలు రామకృష్ణ,అశోక్ కుమార్,సిఆర్టిలు కల్పన,రమ,సుహాసి ,విద్యార్థినీలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంగా తినేలా భోజనాన్ని తయారు చేయాలి -జిల్లా ఏఎస్ఓ,నిడమనూరు మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి

నిడమానూరు ,నవంబర్ 29(ప్రజాజ్యోతి): విధ్యార్థులు ఇష్టంగా తినే విధంగా బోజనాన్ని తయారు చేయాలని జిల్లా ఏఎస్ఓ, నిడమనూరు మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి అన్నారు. గురువారం నిడమనూరు మండలంలోని బీసీ





గురుకుల పాఠశాల, మైనార్టీ గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా రిజిస్టర్లు, విధ్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అధికారులు, విధ్యార్థులతో కలసి సాయంత్రం భోజనాన్ని తిని సిబ్బందికి పలు సూచనలు చేశారు. పాఠశాలలో ఉన్న మెను ప్రకారం.. ఉదయం, మద్యాహ్నం, సాయంత్రం ఎన్ని గ్రాములు ఏఏ పదార్థాలు తీసుకోవాలో.. ఇస్తున్నారా మీకు తెలుసా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి రోజు ఎంత మెతాదులో సరుకులు వినియోగించాలో అంత ఉపయోగించాలని, పిల్లలకు ఆ హక్కు ఉందన్నారు. విధ్యార్థులు ప్రతి రోజు తిన్న అహారం వివరాలకు ప్రత్యేక రిజిస్టరులో నమోదు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు కనిపించే విధంగా అహారం గ్రాములు రాసి గోడపై అంటించాలని సంబదిత ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం వంట చేసే ప్రాంతం,





తరగతి గదులు, పరిసరాలను పరిశీలించి నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

విద్యార్థులకు పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. చలి కాలం కావడంతో నిద్రించే గదుల్లో అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలోతహసీల్దార్ కృష్ణయ్య, నిడమనూరు ఎంఈఓ లావురి వెంకన్న నాయక్ , ఏఎస్ఓ కృష్ణవేణి, కస్తూరిబా గాంధీపాఠశాల ప్రిన్సిపాల్ పద్మ, మైనార్టీ ముస్లిం పాఠశాల వెంకట్ రెడ్డి, సయ్యద్,బిసి గురుకుల పాఠశాల చింతమల్ల రాంబాబు, తదితరులు ,పాల్గోన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీ ఆర్టీయూటీఎస్‌ది కీలక పాత్ర.

### పిల్లలమర్రిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారంలో పాల్గొన్న అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి. ఎమ్మెల్సీగా గెలిపించాలని వినతి.

సూర్యాపేట రూరల్,నవంబర్ 29(ప్రజాజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూటీఎస్ కీలకపాత్ర పోషిస్తుందని,ఉమ్మడి వరంగల్,ఖమ్మం,నల్లగొండ జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో ఉపాధ్యాయులు గడ్డం వెంకటేశ్వర్లు,ఐతగోని సైదులును ఓటు అభ్యర్థించి ఏర్పాటు చేసి మీడియా సమావేశంలో మాట్లాడారు.ఉపాధ్యాయులకు 30 శాతం పీఆర్సీ ఫిట్‌మెంట్,ఉద్యోగ విరమణ వయస్సు 61 సంవత్సరాల పెంపు,పండిట్,పీఈటీ అప్ గ్రేడేషన్‌తో పాటు వేలాది మందికి పదోన్నతులు కల్పించేలా పోరాటం చేసినట్లు గుర్తు చేశారు.ఈ ఎన్నికల్లో ఎమ్మెల్సీగా గెలిపిస్తే సీపీఎస్ రద్దు,ఉద్యోగులకు హెల్త్ కార్డులు,కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస వేతన స్కేల్ అమలు,ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను సాధిస్తామన్నారు.అంతే కాకుండా దేశంలో అత్యధికంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 010 ద్వారా వేతనాలతో పాటు అన్ని రకాల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తంగేళ్ల జితేందర్ రెడ్డి తీగల నరేష్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ కందుకూరి శివశంకర్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రాష్ట్ర బాధ్యులు సోమిరెడ్డి



శ్రీనివాసరెడ్డి మాజీ అధ్యక్షులు కొండేటి రవీందర్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దండగుల ఎల్లయ్య గుజ్జ భాస్కర్ పొన్నగంటి ప్రతాప్ కుమార్ అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ సూర్యాపేట మండలం అధ్యక్షులు వల్లెం శంకర్ ప్రసాద్ గడ్డం వెంకటేశ్వర్లు వివిధ మండలాల బాధ్యులు సంధ్యల వినోద్ నల్ల శ్రీనివాస కొత్తపల్లి సుదర్శన్ రెడ్డి షేక్ బషీర్ పొదిల రవీందర్ ఊట్కూర్ వెంకట్ రెడ్డి జహీర్ ఖాన్ లింగారావు కృష్ణారెడ్డి వెంకటరెడ్డి ఉన్నారు.

## జో రూట్ ఖాతాలో మరో రికార్డు

ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ ఖాతాలో మరో రికార్డు నమోదైంది. స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లి- స్టీవ్ స్మిత్ రికార్డులను అధిగమించాడు. తన టెస్టు కెరీర్‌లో 150వ మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. అయితే కోహ్లి- స్మిత్ ఫ్యాన్స్ మాత్రం ఫుల్ హ్యాపీగా ఉన్నారు. ఎందుకంటే.. ఏ క్రికెటర్ కోరుకోని రికార్డును జో రూట్ అందుకున్నాడు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక డకౌట్లు సాధించిన ఫ్యాబ్-4 బ్యాటర్‌గా రూట్ చెత్త రికార్డు సాధించాడు. అంతకుముందు ఈ రికార్డు విరాట్ కోహ్లి, ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ పేరిట ఉండేది. వీరిద్దరూ డబ్ల్యూటీసీలో ఏడు సార్లు డకౌటయ్యారు. జోరూట్ ఎనిమిది సార్లు డకౌటై ఈ చెత్త రికార్డు అందుకున్నాడు. ముల్తాన్ వేదికగా పాకిస్థాన్‌పై డబుల్ సెంచరీ సాధించిన తర్వాత జో రూట్ నిలకడగా పరుగులు సాధించలేకపోతున్నాడు. గత అయిదు టెస్టు ఇన్నింగ్స్‌లో 90 పరుగులే చేశాడు. తాజాగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో నాలుగు బంతులు ఎదుర్కొని ఖాతా తెరవకముందే పెవిలియన్‌కు చేరాడు. అయితే 150వ టెస్టులో డకౌటైన మూడో బ్యాటర్‌గా జో రూట్ మరో కోరుకోని రికార్డు తన పేరిట లిఖించుకున్నాడు. స్టీవ్ వా (2002లో పాకిస్థాన్‌పై), రికీ పాంటింగ్ (2010లో ఇంగ్లండ్‌పై) తమ 150వ టెస్టులో గోల్డెన్ డకౌటయ్యారు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. హాగ్లీ ఓవల్ వేదికగా న్యూజిలాండ్ - ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న తొలి టెస్టు ఆసక్తికరంగా సాగుతోంది. రెండో రోజు ఆట ముగిసేసరికి పర్యాటక జట్టు ఇంగ్లండ్ 74 ఓవర్లలో అయిదు వికెట్లు కోల్పోయి 319 పరుగులు చేసింది. యువ స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్



(132 బ్యాటింగ్‌బీ 163 బంతుల్లో, 10 ఫోర్లు, 2 సిక్సర్) అజేయ శతకంతో కదం తొక్కాడు. అతనికి తోడుగా కెప్టెన్ బెన్ స్టోక్స్ (37బీ 76 బంతుల్లో, 4 ఫోర్లు) క్రీజులో ఉన్నాడు. కివీస్ కంటే ఇంగ్లండ్ 29 పరుగుల వెనుకంజలో ఉంది. ఒలీ పోప్ (77బీ 98 బంతుల్లో, 8 ఫోర్లు), బెన్ డకెట్ (46బీ 62 బంతుల్లో, 6 ఫోర్లు) రాణించారు. కాగా, ఓవర్‌నైట్ స్కోరు 319/8తో ఇవాళ ఆట ఆరంభించిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 91 ఓవర్లకు 348 పరుగులకు ఆలౌటైంది. గ్లెన్ ఫిలిప్స్ (58 నాటౌట్‌బీ 87 బంతుల్లో, 6 ఫోర్లు, 1 సిక్సర్) అజేయ అర్ధశతకంతో జట్టుకు కీలక పరుగులు అందించాడు. కేన్ విలియమ్సన్ (93బీ 197 బంతుల్లో, 10 ఫోర్లు) టాప్ స్కోరర్. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రిడన్ కార్స్, షోయబ్ బషీర్ చెరో నాలుగు వికెట్లు, అట్కిన్సన్ రెండు వికెట్లు తీశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్.

సూర్యాపేట రూరల్,నవంబర్ 29(ప్రజాజ్యోతి): సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు జక్కలి గోపి సోదరి అశ్విని వివాహం నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం బుగ్గబాయి గూడెం గ్రామానికి చెందిన కడారి




మధు తో గురువారం వివాహం జరిగింది.నూతన వధూవరులను పిల్లలమర్రిలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ శుక్రవారం ఆశీర్వదించారు.ఆయన వెంట బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి,మాజీ జెడ్పీటీసీ జీడి బిక్షం,నాయకులు కల్లెట్లపల్లి శోభన్ బాబు,బంగారి శ్రీనివాస్,రాపర్తి మహేష్,పూర్ణయ్య,దాసరి శంకర్ తదితరులు ఉన్నారు.

## బోయ బాబీ రెడ్డి మృతి బాధాకరం...

**-నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్..**

దేవరకొండ,పిఏపల్లి, నవంబర్ 29(ప్రజా జ్యోతి ) పీఏ పల్లి మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన బోయ బాబీ రెడ్డి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన



సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం సింగరాజుపల్లి గ్రామంలో బాబీ రెడ్డి మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాబీ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... బాబీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.బాబీ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి,మద సుధాకర్ గౌడ్,ఎర్ర యాదగిరి,వంగల కృష్ణ రెడ్డి,సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విశేష అలంకరణలో పిల్లలమర్రి చెన్నకేశవస్వామి.

సూర్యాపేట రూరల్,నవంబర్ 29(ప్రజాజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి చెన్నకేశవస్వామి ఆలయంలో శుక్రవారం పురస్కరించుకుని ఆలయ అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు 11 కేజీల తులసితో ప్రత్యేక అలంకరణ చేశారు.కార్తీకమాసం చివరి శుక్రవారం కావటంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు.ఆలయ కమిటీ ఛైర్మన్ గూకంటి రాజబాబు రెడ్డి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం స్వామి వారి విశేష పూజలు అలంకరణలు జరుగుతాయన్నారు. పురాతన ఆలయాలలో ఒకటిగా సూర్యాపేట జిల్లాలో మొదటి ఉత్తర ముఖ



ద్వారం కలిగి లక్ష్మీ సమేతంగా ఇక్కడ చెన్నకేశవస్వామి ఉండటం విశేషమని తెలిపారు.ఆలయంలో జరిగే పర్వదిన కార్యక్రమాలకు భక్తులు ధన వస్తు రూపేణ సహకారం అందించాలని కోరారు.పురతాన దేవాలయం కావటంతో ఆలయ శిఖర గోపురం శిథిలావస్థకు చెరిందని తిరిగి పున నిర్మానానికి కావలసిన వనరులకు భక్తులు దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్లు విధిగా వ్యాయామం చేయాలి

### డాక్టర్ బి.ఎస్.జే మనోహర్

హుజూర్ నగర్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి)

సీనియర్ సిటిజెన్లు విధిగా వ్యాయామం చేయాలని డాక్టర్ బి.ఎస్.జే మనోహర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ రిటైర్మెంట్ కార్యాలయంలో సామూహిక జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ వృద్ధులు కనీసం అరగంట పాటు వ్యాయామం చేయకపోతే అల్జీమర్స్ కు గురికావడం ఖాయం అన్నారు. 65 సంవత్సరాలు దాటిన వారు తరచుగా రకరకాల ఇన్ఫెక్షన్కు గురి అవు తున్నారని దీని నుండి కాపాడబడాలంటే వ్యాయామం తప్పనిసరి అన్నారు. వృద్ధులు కదలకుండా కూర్చుంటే జీవితం పట్ల నమ్మకం కోల్పోతారన్నారు. ముఖ్యంగా వృద్ధులు కింద పడకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వృద్ధాప్యంలో ఎముకలు పలుచబడే అవకాశం ఉన్నందున గాయాలయితే మానవన్నారు. అలాగే సీనియర్ సిటిజెన్లు చల్లని ప్రాంతాల నుండి రక్షించబడాలని శీతల పానీయాల జోలికి పోరాదన్నారు. ఈ సందర్భంగా నారాయణన్



రఘునాథ్, పందిరి నారాయణరెడ్డి, వెంకయ్యలను జన్మదిన వేడుకల్లో భాగంగా సన్మానించారు. ప్రియాంక అనే పేద విద్యార్థినికి పెన్షనర్ నారపరాజు వెంకటేశ్వరరావు ల్యాప్టాప్ బహుకరించారు. పేద విద్యార్థులు మహంకాళి జగదీష్, నరేష్ లకు ఫీజులు చెల్లించటానికి హుజూర్నగర్ ప్రభుత్వ రిటైర్ ఉద్యోగుల సంఘం 3500 నగదు ఆర్థిక సహాయం అందించింది. కార్తీకమాసం సందర్భంగా పెన్షనర్ బెల్లంకొండ రామలక్ష్మి పెన్షనర్ లందరికీ భోజన వసతి కల్పించింది. ఈ సందర్భంగా డాక్టర్ మనోహర్ ను రిటైర్ ఉద్యోగుల సంఘం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షులు చెన్నా సోమయ్య, అంకతి అప్పయ్య, దేవదానం, కొప్పుల వీరారెడ్డి, మొయినవుద్దీన్, చంద్రశేఖర్, ధర్మారి వెంకటేశ్వర్లు, ఎం ఎస్ ఎన్ రాజు, జక్కుల వెంకటేశ్వర్లు, చంద్రయ్య, లక్ష్మయ్య, తాటి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సల్మాన్ నిజార్ అద్భుత ఇన్నింగ్స్

కేరళ తరపున ఆడుతున్న సంజూ శాంసన్ దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబైపై ఓడిపోయాడు. నవంబర్ 29న హైదరాబాద్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో 4 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఐపీఎల్ మెగా వేలంలో



అమ్ముడుపోకుండా నిలిచిన శార్దూల్ ఠాకూర్ చేతిలో చిక్కి పెవిలియన్ చేరాడు. ఠాకూర్ తొలి ఓవర్‌లోనే శాంసన్‌ను బౌల్డ్ చేశాడు. శాంసన్ తక్కువ పరుగులకే పెవిలియన్ చేరిన తర్వాత.. అతని సొంత జట్టు సల్మాన్ నిజార్ అద్భుత ఇన్నింగ్స్‌తో ఘన విజయం సాధించింది. అతను కేవలం 49 బంతుల్లో 202 స్ట్రైక్ రేట్‌తో 99 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను 8 సిక్సర్లు, 5 ఫోర్లు కొట్టాడు. అతని బలమైన బ్యాటింగ్ కారణంగా కేరళ జట్టు 234 పరుగుల భారీ స్కోరు చేయగలిగింది.ముంబైపై బ్యాట్‌తో విధ్వంసం సృష్టించిన 27 ఏళ్ల సల్మాన్ నీజర్ ఐపీఎల్ మెగా వేలంలో అమ్ముడుపోలేదు. అతను తన బ్రేస్ ధరను కేవలం రూ. 30 లక్షల వద్ద ఉంచాడు. అయినప్పటికీ, అతని కోసం ఏ జట్టు కూడా వేలం వేయలేదు. ఇప్పుడు సల్మాన్ తన ప్రదర్శనతో అందరికీ సమాధానం చెప్పాడు. కేరళ జట్టు 3.5 ఓవర్లలో 40 పరుగుల స్కోరు వద్ద రెండు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత, అతను 4వ నంబర్‌లో బ్యాటింగ్‌కి వచ్చాడు. రోహన్ కున్నుమ్మల్‌తో కలిసి తదుపరి 13 ఓవర్లలో 140 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ భాగస్వామ్యంలో, రోహన్ 181 స్ట్రైక్ రేట్‌తో 48 బంతుల్లో 87 పరుగులు చేయడం ద్వారా కీల సహకారం అందించాడు. 7 సిక్సర్లు, 5 ఫోర్లు కొట్టాడు. అతను ఔట్ తర్వాత కూడా, సల్మాన్ దూకుడు ప్రదర్శించాడు. అజేయంగా 99 పరుగులు చేశాడు. దీనికి సమాధానంగా, ముంబై జట్టు 191 పరుగులకే ఆలౌటైంది. కేరళ 43 పరుగుల తేడాతో సులభంగా విజయం సాధించింది. ఐపీఎల్‌లో అమ్ముడుపోని అజింక్యా రహానే అద్భుతంగా బ్యాటింగ్ చేసి 35 బంతుల్లో 68 పరుగులు చేశాడు. అయితే, అతని ఇన్నింగ్స్ ముంబైకి పని చేయలేదు. అతనితో పాటు శ్రేయాస్ అయ్యర్, పృథ్వీ షాలు కూడా తమ ప్రయత్నం చేశారు. ముంబైకి ఓపెనింగ్ బాధ్యతలు పృథ్వీ షా తీసుకున్నాడు. 235 పరుగుల ఛేదనకు వచ్చిన షా.. 13 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 23 పరుగులు చేశాడు. ముంబైకి తుఫాను ఆరంభం ఇచ్చి ఔట్ అయ్యాడు. మెగా వేలంలో అతను కూడా అమ్ముడుపోకుండా మిగిలిపోయిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ 2025లో రెండవ అత్యంత ఖరీదైన ఆటగాడు అయిన శ్రేయాస్ అయ్యర్ 18 బంతుల్లో 32 పరుగులు చేసిన తర్వాత అబ్దుల్ బాసిత్‌కు బలి అయ్యాడు.

## విద్యార్థులు క్రీడలతో పాటు అన్ని రంగాలలో రాణించాలి

### జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రాజ్ కుమార్

నల్లగొండ, నవంబర్ 29 (ప్రజాజ్యోతి)

విద్యార్థులు క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి కాజా







నజీమ్ అలీ అప్సర్ అన్నారు.శుక్రవారం మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన క్రీడా పోటీల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సహాయ వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారులు సంజీవయ్య, ఎన్జారో సూపరింటెండెంట్ పాండురంగం, వసతిగృహ సంక్షేమంధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు బి.రణదివె, వసతి గృహ సంక్షేమ అధికారులు, మాధికారులు, పిఈటిలు, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామానుజన్ స్ఫూర్తితో విద్యార్థులు ఎదగాలి

**ఎం ఈ ఓ ఇంజమూరి కాటయ్య**

**విద్యార్థులకు మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ**

**పోటీ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత**

పాలకవీడు,నవంబర్ 29(ప్రజా జ్యోతి ): గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ భవిష్యత్తులో అనుకున్న రంగాలలో సాధించాలని పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య అన్నారు.శుక్రవారం మ్యాథ్స్ టాలెంట్ పరీక్షలను మండల స్థాయిలో విద్యార్థులకు స్థానిక జడ్పీహెచ్ఎస్



పాలకీడులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ విద్యార్థి దశలో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ పోటీలో గెలుపొందిన అరవిందు ,సింధు, దీపిక ,దేహ శ్రీ, నీరజ్ లకు ప్రశంస పత్రం తో పాటు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ సరస్వతి సైదులు, ఉపేందర్ శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరరావు, సుభాషిని, రెహమతు, నరేష్ నర్సోజి కవిత తదితరులు పాల్గొన్నారు